కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతుధర

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, నవంబర్ 22 : ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతుధర పొందాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఉప్పరిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ రజితామల్లేశ్, అనంతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు కంప్యూటర్లు అందజేత

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న జలంధర్‌రెడ్డి

అచ్చంపేట టౌన్, నవంబర్ 22 : విద్యార్థులు ఒకలక్ష్య సాధనతో ముందుకెళ్తే అనుకున్న గమ్యాన్ని చేరుకుంటామని జలంధర్‌రెడ్డి అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గణపతిరెడ్డి, రాష్ట్ర మాజీ చీఫ్‌ఇంజినీర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు హాజరై మాట్లాడారు. 1970-75 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు. ఈ సందర్భంగా 4 కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ప్రేయర్ చేయడానికి ఆడిటోరియంకు భూమిపూజ చేశారు. తాగునీటికి వాటర్‌ప్లాంట్ కొత్తగా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాశాధికారి వెంకటరమణ, ప్రిన్సిపల్ సుహాసిని, సీనియర్‌అసిస్టెంట్ గోవర్ధన్, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభం

ఉచిత బస్సు ప్రారంభిస్తున్న ఈఈ నర్సింహారెడ్డి

శ్రీశైలం, నవంబర్ 22 : శ్రీశైల క్షేత్రానికి వచ్చే యాత్రికుల సౌకర్యాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉచిత బస్సును ప్రారంభించినట్లు ఈవో చంద్ర శేఖర్‌ఆజాద్ అన్నారు. వారాంతపు సెలవుల్లో వేల సంఖ్యల్లో భక్తులు క్షేత్రానికి చేరుకుంటారు. యాత్రికులకు అవసరమైన వాహన పార్కింగ్‌ను అవుటర్ రింగ్‌రోడ్డు ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఆ పార్కింగ్ ప్రాంతాల నుంచి గణేశ్‌సదన్ మీదుగా అన్నదాన భవనం, డొనేషన్ కౌంటర్, క్యూకాంప్లెక్స్, నందిసర్కిల్ వరకు ప్రతి అరగంటకు ఒక బస్సు ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచితంగా తిప్పేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఈఈ నర్సింహారెడ్డి, డీఈ చంద్రశేఖరశాస్త్రి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత డిమాండ్

జిల్లా కమిటీలో మాట్లాడుతున్న కందికొండ గీత

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 22 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామన్న హామీ అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గీత డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గీత మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చింది కానీ అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి పద్మ, ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి, వెంకటమ్మ, కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ, చెన్నమ్మ, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

బిందు సేద్యంతో అధిక దిగుబడులు

అచ్చంపేట రూరల్, నవంబర్ 22 : రైతులు బిందుతుంపర సేద్యం ద్వారా పంటల్లో అధిక దిగుబడులను సాధించవచ్చని ఆర్టీటీ స్వచ్ఛంద సంస్థ పీడీ లింగప్ప అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని రైతువేదికలో తుంపరసేద్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్ప్రింక్లర్ పరికరాల దాత స్పెయిన్ దేశస్థులు మాథ్యుస్‌తో కలిసి పాల్గొన్నారు. నల్లమలలో 24 ఏండ్లుగా పేదరైతుల వ్యవసాయాభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీశైలం రీజియన్ పరిధిలోని అంబగిరి, అంకిరోనిపల్లి, మాడాపూర్, కొత్తపల్లి, సింగారంలో రూ.6కోట్ల వ్యయంతో 288 మంది పేదరైతులకు స్ప్రింక్లర్లను అందజేయనున్నామన్నారు. మాథ్యుస్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు తమ దేశస్థులు విన్సెంట్‌ఫెర్రర్ స్ఫూర్తితో ఆర్థికసహకారం చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్టీఎల్ సుధాకర్‌రెడ్డి, ఎస్టీవోలు నరేశ్‌కుమార్, శ్రీనివాసులు, హరినాథ్ ఉన్నారు.

క్వింటాకు రూ.10వేలు కేటాయించాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 22 : పతి రైతులకు ప్రభుత్వం క్వింటాకు రూ.10వేలు గిట్టుబాటు ధర కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లోని లక్ష్మణాచారి భవనంలో ఏర్పాటు చేసిన అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా, వైద్యం ఇప్పటికే కార్పొరేట్ చేతుల్లో అమ్ముడుపోయే ఆటవస్తువుగా మారిందని, రైతులను సైతం ప్రభుత్వం మద్దతు ధర కల్పించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. పత్తి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పత్తి రైతుకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపిచారి, జిల్లా ఉపాధ్యక్షుడు బాలపీరు, విజయ్, నవీన్, రాము పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కేటాయించిన మిల్లులకే ధాన్యాన్ని తరలించాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బిజినేపల్లి, నవంబర్ 22 : వరి ధాన్యాన్ని తమకు కేటాయించిన మిల్లులకే తరలించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని వట్టెంలో గల కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బుధవారం సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించిన మిల్లులకు కాకుండా ఇతర మిల్లుకు తరలించరని వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీ నిర్వహించమన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకే తరలించాలని ఆదేశించారు. లేనియెడల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన మిల్లులకు కాకుండా ఇతర మిల్లుకు ధాన్యాన్ని తరలించిన సీసీ లక్ష్మణ్‌ను విధుల నుంచి తొలగించామని తెలిపారు. రైతుల ధాన్యాన్ని బస్తాలో 40 కిలోల 600 గ్రాములకు మించి సేకరించరాదని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యంలో చెత్త చెదారం తొలగించేందుకు అధునాతన మిషన్లను అందుబాటులో ఉంచామని, ఈ సేవలను రైతులు ఉచితంగా వినియోగించుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీఎస్‌వో శ్రీనివాసులు, డీఆర్‌డీవో ఓబులేసు, తాసీల్దార్ శ్రీరాములు, ఏపీఎం రజిత, ఏవో నీతి ఉన్నారు.

ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించాలి

- రెవెన్యూ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా

తాసీల్దార్‌కు వినతి అందజేస్తున్న బాధితులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 22 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీపురం రోడ్డులో బీసీ కాలనీలో ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ బీసీ కాలనీ నుంచి ఇళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట బాధితులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో ఎర్రజెండాలు పట్టి ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహిస్తే ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 110 గజాల స్థలం చొప్పున కేటాయించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు చాలా మంది ఇల్లు కట్టుకొని నివాసం ఉంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అనేక సందర్భాల్లో ఇళ్లను క్రమబద్ధీకరించాలని, రోడ్లు, తాగునీటి సౌకర్యం, పాఠశాల, హెల్త్ సెంటర్, ఆలయం, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆ స్థలాలను అమ్మడానికి కొనడానికి వీలులేదని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు చెప్పడం దుర్మార్గమైన చర్య అన్నారు. దినసరి కూలీ చేసుకొని ఎన్నో ఇబ్బందులు పడుతూ చిన్నపాటి గూడును ఏర్పాటు చేసుకుంటే సౌకర్యాలు కల్పించాల్సించి క్రమబద్ధీకరించాల్సిందిపోయి స్వాధీనం చేసుకునేందుకు నోటీసులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. వెంటనే తాము నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాధితులు పర్వతాలు, గీత, అశోక్, రమేశ్, రాము, కాశన్న, మధు, వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య, భరత్, హేమలత, ఈశ్వరమ్మ, భవాని, లక్ష్మయ్య, మురళి, జ్యోతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో ప్రతిభ కనబర్చాలి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 22 : విద్యార్థులు విద్యతోపాటుగా క్రీడల్లో తమ సత్తాను చాటాలని తోటపల్లి జెడ్పీ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం విష్ణుమూర్తి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు దాతలు సమకూర్చిన స్పోర్ట్స్ డ్రస్సులను పీడీ పురన్‌చంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలు వీఎన్‌ఆర్ చికెన్ సెంటర్ బాలకిష్టయ్య విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు స్పోర్ట్స్ డ్రస్సులను అందించారని, ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వెల్దండ, నవంబర్ 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఆర్‌ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు పోలె అశోక్, భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఐపీఏపీఎస్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం పురస్కరించుకొని శాంతి సాంకేతిక విప్లవం జీవనోపాధిని ఎలా ప్రభావితం చేస్తుంది, 2050 నాటికి ఎలా జీవిస్తారు అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఇద్దరికి చోటు

చారకొండ, నవంబర్ 22: కల్వకుర్తి మార్కెట్ కమిటీలో మండలానికి చెందిన ఇద్దరికి చోటు కల్పించారు. చారకొండ సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్, జూపల్లి గ్రామానికి చెందిన ముస్తఫా ముజ్జుభాయ్‌కి నియమించారు. తమకు మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించిన వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కశిరెడ్డినారాయణరెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీలో చోటు దక్కడంపై మండలంలో పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇసుకట్రాక్టర్ పట్టివేత

ఉప్పునుంతల, నవంబర్ 22 : ఎలాంటి అనుమతులు లేకుండా శుక్రవారం అక్రమంగా ఇసుకను లోడ్‌చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కంసానిపల్లి శివారులోని డిండివాగు ప్రాంతంలో అక్రమంగా గ్రామానికి చెందిన బయ్య శ్రీనివాసులు ట్రాక్టర్‌కు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను లోడ్ చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

ఉప్పునుంతల, నవంబర్ 22 : మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం డీఎస్పీ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతిగ్రామంలో నేను సైతం, కమ్యూనిటీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల్లో నైట్ పెట్రోలింగ్ పెంచాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సైకి సూచించారు. కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై వెంకట్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

సేఫ్టీక్లీనిక్‌పై అవగాహన

అచ్చంపేట టౌన్, నవంబర్ 22 : పట్టణంలోని జీఎన్‌ఆర్ స్కూల్‌లో సేఫ్టీక్లీనిక్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్‌గ్యాస్ మేనేజర్ గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు సిలిండర్ వాడకంపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలరాజు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే కంటి సమస్యను గుర్తించాలి

- జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ : కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 22 : ప్రతి ఒక్కరికీ ప్రాథమిక దశలోనే కంటి సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 305 పాఠశాలల్లో, కళాశాలల్లో 30,264 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించమన్నారు. 1100 మందికి దృష్టిలోపం, 140 మందికి ఇతర కంటి సమస్యలు గుర్తించామని తెలిపారు. దృష్టి లోపం గల వారికి త్వరలోనే ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఆర్‌బీఎస్ ప్రోగ్రాం అధికారి రవికుమార్ మాట్లాడుతూ శుక్రవారం పాఠశాలలో 300 మంది విద్యార్థుల కళ్లను పరీక్షించామన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారిణి మహతి, డీపీవో రేణయ్య, అఫ్తాల్మిక్ ఆఫీసర్ బాలాజీ, ఏఎన్‌ఎం స్వప్న, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతృత్వం మహిళలకు ఒక వరం

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 22 : మానవ జీవితంలో మాతృత్వం మహిళలకు ఒక వరమని గర్భస్త సమయంలో ప్రతి గర్భిణి సమతుల్య ఆహారం తీసుకోవడం తప్పనిసరని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీసత్యసాయి బాబా జయంతి సందర్భంగా 45మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ గర్భస్త సమయంలో ప్రసవ సమయంలో ప్రసవానంతరం సమయంలో తప్పనిసరిగా పలు జాగ్రత్తలు వహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడడు రాజశేఖరశర్మ, సాయి ప్రశాంతి చారిటుబల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు హకీం మురళి, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా టీకాల అధికారి రవికుమార్‌నాయక్, వైద్యాధికారి సులోచన, తేజస్విని, మేఘనారెడ్డి, మహిళ కన్వీనర్ సువర్ణ, సభ్యులు సంగీత, శారద, లలిత, పావని పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు పెంచి ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపట్టిన దివ్యాంగులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 22 : దివ్యాంగులకు అందిస్తున్న పింఛన్‌ను రూ.6వేలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతువులకు చేనేత కార్మికులకు, ఒంటరి మహిళలకు రూ.4,016, దివ్యాంగులకు రూ.6వేల వరకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నాటికీ ఆ హామీని అమలు చేయడంలో విఫలం కావడంతో వెంటనే పింఛన్‌ను పెంచి ఇవ్వాలని నిరాహార దీక్ష చేపట్టామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడుపాషా, నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, రాములు, నాగరాజు, మహిళా అధ్యక్షురాలు శిరీష, పరశురాములు, బొజ్జన్న, విష్ణుమూర్తి, మల్లేశ్, రాములు, లక్ష్మీనారాయణ, మాసన్న, కాశన్న, పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

బల్మూరు, నవంబర్ 22 : మండలంలోని గట్టుతుమ్మెన్ గ్రామంలో ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రమాదేవి శుక్రవారం తెలిపారు. గ్రామంలో భూమి విషయంలో గొడవలుపడి స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. స్వామి అనేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సూచించారు.

90శాతం సర్వేపూర్తి

బల్మూరు, నవంబర్ 22 : ఇంటింటి సమగ్ర సర్వేలో భాగంగా ఇప్పటివరకు మండలంలో 90శాతం పూర్తయిందని ఎంపీడీవో రాఘవులు శుక్రవారం తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలు, అందరు బాధ్యతగా సర్వే అధికారులకు సహకరించాలని సూచించారు.

ట్రాక్టర్ ఢీకొని మాజీ సర్పంచ్‌కు గాయాలు

తిమ్మాజిపేట, నవంబర్ 22: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో మాజీ సర్పంచ్ బాల్‌రాజుకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని దేవాలయం వద్ద బైక్‌పై వస్తున్న బాల్‌రాజును ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో కాలు విరిగినట్లు తెలిపారు. వెంటనే అతన్ని మహబూబ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

నోడల్ అధికారి తనిఖీ

అమ్రాబాద్, నవంబర్ 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల హాజరును, వార్షికపరీక్షల సన్నద్ధతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలు విడుదల

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 22 : కొల్లాపూర్ మండలం సోమశిల కృష్ణానదిలో ఇటీవల నాసిరక చేప పిల్లలు ఉండడంతో మంత్రి జూపల్లి కృష్ణారావు తిప్పిపంపడంతో మళ్లి శుక్రవారం సోమశిల కృష్ణానదిలో జిల్లా మత్స్యఅధికారి డాక్టర్ రజిని ఆధ్వర్యంలో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణానదిలో మూడు రకాల చేపపిల్లలు వదిలామని ఆమె పేర్కొన్నారు. 96,200 చేపపిల్లలను వదిలినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేసింది. కార్యక్రమంలో జిల్లా మత్స్య అధికారులు, సొసైటీ అధ్యకుడు గోవిందు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 22 : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో శ్రీను ఎలక్షన్‌డీటీ అనితలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23, 24వ తేదీల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజులపాటు బూత్ లెవల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. 01.01.2 025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు స్పెషల్ క్యాంపెనింగ్ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మాజీ మంత్రి విగ్రహాన్ని ఆవిష్కరించాలి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 22 : మాజీ మంత్రి మహేంద్రనాథ్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేయాలని మాజీ జెడ్పీటీసీ మురళీధర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి జోన్న లబోగుడలాంటి చిన్న గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించి మంత్రిగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సేవలు చేసిన మాజీ మంత్రి మహేంద్రనాథ్ కాంస్య విగ్రహాన్ని కొల్లాపూర్ చౌరస్తాలో ఆవిష్కరణ చేయకుండా అసంపూర్ణంగా వదిలివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.

వ్యవసాయ మార్కెట్లకు పాలకమండళ్లు

కల్వకుర్తి, నవంబర్ 22 : రాష్ట్ర వ్యాప్తంగా 11 వ్యవసాయ మార్కెట్లకు పాల మండళ్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 11 పాలకమండళ్లలో కల్వకుర్తి నియోజకవర్గంలో రెండు పాలకమండళ్లు ఉన్నాయి. కల్వకుర్తి, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లకు ప్రభుత్వం పాలకమండళ్లు ఏర్పాటు చేసింది. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్‌గా మనీల, వైస్ చైర్మన్‌గా వంగూర్ మండలానికి చెందిన దేశినేని పండిత్‌రావు, ఆమనగల్లు మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా గీత, వైస్ చైర్మన్‌గా కడ్తాలకు చెందిన భాస్కర్‌రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

కల్వకుర్తిరూరల్, నవంబర్ 22 : కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ సేవా భవనంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రిటైర్డు ఐపీఎస్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాల